
సాయుధ పోరాటంతోనే..

వెట్టి చాకిరిపై ఆంక్షలు తొలిగాయి



మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి



కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న
తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

- సుస్థిర పరిపాలనతో ప్రభుత్వం కొనసాగుతోంది
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు
- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నాం
- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి
- కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవానికి హాజరై జెండా ఆవిష్కరణ

కామారెడ్డి ,సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటంతోనే వెట్టిచాకిరి, భావ వ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృభాష అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి హైదరాబాద్ సంస్థానం రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారిందని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవానికి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మలతో కలిసి హౌజింగ్‌బోర్డు కాలనీ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వమతాలను ఆదరిస్తు శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలుకన్న గ్రామస్వ రాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో ప్రబవిల్లుచున్నదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు పైసా ఖర్చులేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3.54 కోట్ల మంది మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని దీని ద్వారా మహిళలకు రూ.69.98 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రభుత్వం 4కోట్ల 84లక్షల రాయితీని అందించిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 1,43,899 మంది వినియోగదారులకు 2లక్షల 97వేల 121 గ్యాస్ సిలిండర్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం 8కోట్ల 56లక్షల రాయితీని అందించిందని తెలిపారు. రైతులకు పంట రుణాల మాఫీ 2024 పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందని జిల్లాలో ఇప్పటి వరకు 91వేల 259 మంది రైతుల ఖాతాల్లో 646 కోట్ల 47లక్షలు జమ చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు ఉచిత కరెంటు జిల్లాలో 1,09,436 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు 24 గంటల పాటు నిరంతర ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి నిరంతరం సరఫరా గురించి 25 కేవీఏ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఐదు లక్షల వరకు ఉన్న వైద్య ఖర్చుల పరిమితిని 10లక్షల వరకు తమ ప్రభుత్వం పెంచిందని తెలిపారు. అదనంగా ఆరోగ్యశ్రీ పరిధిలో 163 వ్యాధుల చికిత్సలను చేర్చి మొత్తం 1,672 వ్యాధుల చికిత్సలను అందిస్తూ పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గంలో 3500 చొప్పున రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులకు పంటల బీమా పథకం వర్తింపచేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్‌బీమా యోజన పథకంలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం కింద రైతుల తరపున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్లను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కోసం ప్రతీ నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. రెడ్డిపేట, ఇసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం స్వచ్ఛహీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, జడ్పీ సీఈవో చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థిని





అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధూ శర్మ





నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మొక్కలను నాటి అడవిని సంరక్షించాలి

● డీఎఫ్‌వో నిఖిత



దోమకొండలో మొక్క నాటుతున్న అధికారులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 17 : మొక్కలను నాటి అడవిని సంరక్షిచాల్సిన బాధ్యత అందరిపై ఉందని కామారెడ్డి డీఎఫ్‌వో నిఖిత అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి అర్బన్ పార్కులో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో రామకృష్ణ, ఎఫ్ఆర్‌వో ఓంకార్, డిప్యూటీ రేంజ్ అధికారి పృథ్వీరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దశరథం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మహేందర్, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఏఈ సాయినాథ్, రైతువేదిక వద్ద ఏవో కిషన్, సహకార సంఘం వద్ద అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులు పల్లె బృహత్ ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ నెల 17నుంచి ప్రారంభం అయిన స్వచ్ఛతాహి కార్యక్ర మాలను విజయవంతం అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛతాహి కార్యక్రమాలు గ్రామాల్లో ఈ నెల 17 నుంచి ప్రారంభమై అక్టోబరు 2 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాము, ఈజీఎస్ ఏపీవో తులసీరాం, ఈసీ స్వామిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భిక్కనూరు: గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని భిక్కనూరు ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్ అన్నారు. మంగళవారం భిక్కనూరు గ్రామ పంచాయతీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో మహేష్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ నరేం దర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దోమకొండ: మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం దోమకొండ పల్లెప్రకృతి వనం వద్ద అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వన మహోత్సవంలో ఒక చెట్టు అమ్మ పేరుపై నాటుదాం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మంగళవారం నుంచి ప్రారంభమైన కార్యక్రమం అక్టోబరు 2 వరకు స్వభావ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో ఏపీఎం రాజు, ఏపీవో రజని, పంచాయతీ కార్యదర్శి రమేష్, టీఏలు రాజేశ్వర్, లింగం, సీసీలురమేష్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజలింగం, మహిళా సంఘం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: స్వచ్ఛతహీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ అధికారి అనిల్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ చెంతకు..

గణపయ్య!







- గణపతి బొప్ప మోరియా అంటూ జయజయ ధ్వనాల మధ్య గణపయ్యకు ఘనంగా వీడ్కోలు
- జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం
- నిమజ్జనోత్సవాన్ని పర్యవేక్షించిన ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీలు

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 17: గంగమ్మ చెంతకు గణపయ్య చేరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత 11 రోజులుగా పూజలందుకున్న గణపయ్యకు భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. గణపతి బొప్పా మోరియా.. ఆదా లడ్డు చోరియా..!! అంటూ కేరింతలు, నృత్యాలు చేస్తూ, ఈలలు వేస్తూ నిమజ్జనానికి గణనాథులను తరలించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలోని టేక్రియాల్ సమీపంలో గల పెద్ద చెరువులో మంగళవారం అర్ధరాత్రి వరకు గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ గల్లీల్లో వెలసిన గణనాథులను వాహనాల్లో ఉంచి డప్పు చప్పుళ్ల, బ్యాండ్ మేళాలు, వివిధ వేషధారణలు, కళారూపాల మధ్య తరలించారు. ఉదయం నుంచి తరలివెళ్లిన గణనాథులను చెరువు వద్ద నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. అలాగే చిన్న వాటిని నిమజ్జనం చేసేందుకు డోజర్ ట్రాక్టర్లు, గజ ఈతగాళ్లతో పాటు ప్రత్యేక మున్సిపల్ సిబ్బందిని నియమించారు. అంతేగాకుండా నిమజ్జన ప్రదేశంలో చుట్టూ బారీకేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను, భక్తులను పోలీసులు అదుపు చేశారు. నిమజ్జన కార్యక్రమాలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పర్యవేక్షించారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో భక్తులను, ప్రజలను రానీయకుండా పోలీస్ సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలు అందించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. సుమారు 500లకు పైగా గణనాథులను నిమజ్జనం చేశారు. దారి పొడవునా ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి సమయాన్ని వృథా చేయకుండా గణనాథుల ఊరేగింపును కొనసాగించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బందోబస్తులో పాల్గొని ట్రాఫిక్ పునరుద్ధరణతో పాటు శాంతియుతంగా, ప్రశాంతంగా గణేష్ శోభాయాత్రతో పాటు నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా కృషి చేశారు. నిమజ్జన ప్రదేశంలో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ సిబ్బంది దగ్గరుండి చూపరులను, గణేష్ మండళ్ల నిర్వాహకులను చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో యదావిధిగా నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంతో పోలీసు అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డిలో వినాయక శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన భక్తులకు జేపీఎన్ రోడ్డు, సుభాష్‌రోడ్డు, పెద్దబజార్, తిలక్ రోడ్డులో అల్పాహార సౌకర్యాలు ఉచితంగా ఏర్పాటు చేశారు. షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, నీళ్ల ప్యాకెట్లను ఇందిరాచౌక్ వద్ద ఏర్పాటు చేశారు.

గల్ఫ్ కార్మికులను నిరాశ పరిచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు17: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాల్సింది పోయి ప్రభుత్వం వారి ఆశలను నిరాశ పరిచిందని ప్రవాస భారతీయ హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహంనాయుడు అన్నారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీలోపు సమగ్ర ఎన్‌ఆర్‌ఐ పాలసీ గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాట్లు చేస్తామని ఇచ్చిన హామీని వదిలేసి తూతూ మంత్రంగా జీవోనెంబర్ 205ను విడుదల చేసి గల్ఫ్ కార్మికుల ఆశయాలను ఆడియాసలు చేసిందని విమర్శించారు.

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 17: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం అధికారికంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్మికులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారికి ఉపాధిని కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయని అదనపు కలెక్టర్ అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దేశం పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కానం విశ్వకర్మ అని ఆయన కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా ఈ జయంతి వేడుకలను కొనసాగిస్తుందన్నారు. అర్హులైన అన్ని కుల వృత్తులు చేతివృత్తులు చేసుకునే వారి కోసం కేంద్ర ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ గ్యారేజీలో చోరీకి విఫలయత్నం

నవీపేట,సెప్టెంబరు 17: మండల కేంద్రంలోని బాసర రోడ్డు మూలమలుపు వద్ద శుక్రవారం రాత్రి షేక్.వలీకి చెందిన ట్రాక్టర్ గ్యారేజీలో గుర్తు తెలియని దుండగుడు చోరీకి విఫలయత్నం చేశాడు. అర్ధరాత్రి సమయంలో గ్యారేజీ లోపికి ప్రవేశించిన దుండగుడు అందులో ఉన్న ట్రాక్టర్‌ను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నిస్తూ షెడ్డులో ఉన్న రెండు కార్లను ఢీకొట్టడంతో అవి దెబ్బతిన్నాయి. పక్కనే ఉన్న జీపీకి చెందిన బోరు మోటారు స్టాటర్ బోర్డు సైతం ధ్వంసమైంది. దీంతో దుండగుడు ట్రాక్టర్‌ను అక్కడే వదిలేసి పారిపోయాడు. ఈ విషయం షెడ్డులో ఉన్న సీసీ కెమెరాలో నమోదైంది.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

రుద్రూరు, సెప్టెంబరు 17: పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని రుద్రూరు ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల సమీకృత కార్యాలయం ఆవరణలో ఆయన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజేశ్వర్, ఏపీఎం భాస్కర్, రుద్రూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ గంగాధర్, మాజీ జడ్పీ టీసీ గంగారాం, మాజీ ఎంపీసీలు, సొసైటీ మాజీ చైర్మన్ పత్తి రాము, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, సీసీలు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల చెక్కుల పంపిణీ

మోర్తాడ్, సెప్టెంబరు 17: మోర్తాడ్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పంట రుణాలు మాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాల చెక్కులను సొసైటీ చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్నలు పంపిణీ చేశారు. రైతులు పంట రుణాలను సద్వినియోగం చేసుకొని మండలంలో రుణాలు చెల్లించాలని చైర్మన్ అన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు

ఏర్గట్ల, సెప్టెంబరు 17: మండల కేంద్రంలోని గౌడ సంఘానికి చెందిన ఎల్లమ్మ ఆలయానికి ఎస్‌డీఎఫ్ నుంచి 2లక్షల50వేలు నిధులు మంజూరీ కాగా అట్టి ప్రొసిడింగ్ కాపీని కాంగ్రెస్ నాయకులు సంఘ సభ్యులకు అందజేశారు. నిధులు మంజూరికి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునిల్ కుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నెల మురళి గౌడ్, ప్రసాద్‌గౌడ్, రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా నంబీ శ్రీనివాస్

వేల్పూర్, సెప్టెంబరు17: మండలంలోని మోతె గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నంబి శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్టు పీఆర్టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు బోడ దేవనందం, సీవీ.నర్సింహరావు తెలిపారు. ఈ సందర్భంగా నంబి శ్రీనివాసును మండల పీఆర్టీయూ నాయకులు అభినందించారు.

బోధన్‌లో రక్తదానం

బోధన్‌రూరల్,సెప్టెంబరు 17: రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక బాలరాజు అన్నారు. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఏకచక్రేశ్వరాలయంలో పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్, మాజీ కౌన్సిలర్‌లు రామరాజు, ధర్మపురి, నాయకులు అరవింద్, వాసు, సందీప్, పవన్, గంగాదర్, వేణు, ప్రశాంత్, గౌతం, వెండి గంగాధర్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ట్రాలీ అద్దం ధ్వంసం చేసిన కౌన్సిలర్

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు17: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆటో ట్రాలీ అద్దాన్ని కౌన్సిలర్ బారడ్ రమేష్ ధ్వంసం చేశారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం అనంతరం నూతనంగా కొనుగోలు చేసి న చెత్త సేకరణ నూతన ఆటో ట్రాలీలను ప్రారంభించడానికి ఉంచగా ఆకస్మాత్తుగా కౌన్సిలర్ రమేష్ రాయితో ఓ ఆటో ట్రాలీ అద్దాన్ని ధ్వంసం చేశారు. గత 20రోజుల కిందట మున్సిపల్ పరిధిలో చెత్తసేకరణ కొరకై వాహనాలను కొనుగోలు చేసి మున్సిపల్ పేరిట రిజిస్ట్రేషన్‌లు చేసి మంగళవారం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ప్రారంభించే సమయంలో ఆకస్మాత్తుగా ట్రాలీ అద్దాలు ధ్వంసం చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. ఈ విషయమై కౌన్సిలర్‌లు, కమిషనర్ నిలదీయగా తన వార్డుకు చెత్తసేకరణకు ఆటోను పంపడంలేదని సమా ధానం ఇచ్చారు.దీంతో కమిషనర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరియైన పద్దతి కాదని, మార్గదర్శకంగా ఉండాల్సినవారే దాడులకు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు.

బాలుడి కుటుంబాన్ని పరామర్శ

ముప్కాల్, సెప్టెంబరు17: బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామా నికి చెందిన రాకేష్ అనే బాలుడిని ఇటీవల కొంత మంది దారుణంగా హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ మంగళవారం మండ లంలోని చిట్టాపూర్ గ్రామంలోని మృతుడు రాకేష్ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. రాకేష్‌ను హత్య చేసిన వ్యక్తులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తానని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బషీరాబాద్‌లో మొక్కలు నాటిన ప్రత్యేక అధికారి

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 17: ఏక్‌పేడ్ మాకేనామ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బషీరాబాద్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి బి చంద్రశేఖర్ గ్రామపంచాయితీ ఆవరణలో మొక్కలు నాటారు. తెలంగాణ ప్రజాపరిపాన 'దినోత్సవాన్ని పురస్కరించుకుని మొదట గ్రామపంచాయితీ ర్యాలయంలో ఆయాన జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సక్కరం అశోక్, నాయకులు శ్రీరాముల మురళి, సుమన్ ఎన్నెలపాల్గొన్నారు.

జిల్లా అంతటా ఘనంగా ప్రజా పాలన దినోత్సవం


జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్


వేల్పూర్ ఎంపీపీ కార్యాలయంలో ..


సీపీ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న సీపీ

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 17: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నందున జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్ర విలీనానికి ముం దు తెలంగాణ పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి అసువులు బాసిన అమరులందరికి నేతలు నివాళులర్పించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకే అప్పటి నేతలు పోరాటాలు చేశారని మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ వారి చర్యలను మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, వేణురాజ్, రత్నాకర్, విపుల్‌గౌడ్, నరేందర్, భూపాల్, బొబ్బిలి రామకృష్ణ, వెంకటేశ్, ముత్యంరెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, నాయకులు పోల శ్రీనివాస్, సతీష్, గోవర్ధన్ స్వామి, వసుమతి దేవి, నటరాజ్‌గౌడ్, దినేష్‌బాబు,గురుచరణ్, తదితరులు పాల్గొన్నారు.

● నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ దండు నీతూకిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.

● టిడిపి ఆధ్వర్యంలో

ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయం ఆవరణలో పార్లమెంటరీ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, శంకర్, నర్సింలు, నర్సింహా, పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజాగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో సాయిరాం, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రాజగంగారాం, పంచా యతీరాజ్ కార్యాలయంలో డీఈ కిషన్‌నాయక్‌లు జెండాను ఎగుర వేశారు.

బోధన్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం బోధన్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రుద్రూరు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రుద్రూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు మండల బీజేపీ అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ, మండలం, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిష్, ఆర్ఐ అశోక్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో కలిసిన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో జాతీయ పతకాన్ని ఎగుర వేయాలని ఆదేశించండంలో అన్ని ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలల్లో జాతీయ పతకాన్ని అధికారులు, ప్రధానోపాద్యాయులు మంగళవారం ఎగుర వేశారు. సిరికొండలో బిజెపి ఇచ్చిన పిలుపు మేరకు విముక్తి దినోత్సవం పేరుతో మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి మువ్వన్నెల జండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పెద్దబజార్:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విముక్తికై అమరులైన త్యాగమూర్తులను స్మరించుకుంటూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్ని: చందూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవంను వైభవంగా నిర్వహించారు. విండో ఛైర్మన్ అశోక్ యాదవ్ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కల్లూరి రాంరెడ్డి, కర్లం సాయిరెడ్డి, కొత్త్రేల్ల శ్రీనివాస్, మాదరపు రాంరెడ్డి, దశరథ్ రెడ్డి, ఎంపీడీవో నీలావతి, కార్యదర్శి శ్రీనివాస్, అర్కల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

డొంకేశ్వర్: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షైమద్‌హుస్సెన్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విద్యాసాగర్, పంచాయతీ కార్యాఅయల్లో కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, చిన్నారెడ్డి, బోడమీది బాలకిషన్, వైస్‌ఛైర్మన్ ము న్న, రింగుల భూషణ్, జిమ్మి రవి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గ్రంథపాలకులు రాజారెడ్డి, అసిస్టెంట్ లైబ్రెరియన్ తారకం, రాజేశ్వర్, అభిలాష్, భాగ్యలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీలలో, సొసైటీల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు అధికారులు ఎగురవేశారు.

ధర్పల్లి:మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలకృష్ణ, తహశీల్దార్ మాలతి, ఈవో సైఫొద్దీన్, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ జాతిపిత ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రసంగిస్తూ.. చాకలి ఐలమ్మ, రావి నారాయణ రెడ్డి, భీమ్‌రెడ్డి నర్సింహరెడ్డి, ధర్మభిక్షం గౌడ్ లాంటి ఎందరో మహనీయులు సాయుధరైతంగా పోరాటలు చేసి నిజాం పాలన నుంచి విముక్తి కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు, కాంట్రాక్టు అధ్యాపకులు, విద్యార్థులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుప్పాల నరేష్, బోగ దేవేందర్, మురళీగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఒడ్యాల రాములు, వీడీసీ అధ్యక్షుడు జక్కం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో తెలంగాణ పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేష్, 17గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రుద్రూరు:మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ బర్మావత్ తారాబాయి, ఐకేపీ కార్యాలయం, రుద్రూరు గ్రామ పంచాయితీ కార్యాలయం, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఖిల్లా:జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఉషా, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు. నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సీపీ కల్మేశ్వర్ సింగన్‌వార్ జాతీయ పతాకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో జాతీయ జెండాను మేనేజర్ రాజప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నవీపేట: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నాగనాథ్, మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వెంకట రమణ, ఐకేపీ కార్యాలయం ఆవరణలో మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, నవీపేట సొసైటీ ఆవరణలో ఛైర్మన్ అబ్బన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు బూరోల్ల అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుండారం శేఖర్, ఇన్‌చార్జీ కార్యదర్శి రవి, డైరెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మోస్రా: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని చింతకుంట, గోపూర్, చే నెంబర్ తండా, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్, పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్య, మండల పరిషత్‌లో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సందీప్, జాతీయ జెండాను ఎగురవేశారు.

వేల్పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం మండల గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధశాఖల ప్రభుత్వ కార్యాలయాలల్లో, పంచా యతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం వివిధ గ్రామాలలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సిరికొండ: తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో కలిసిన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో జాతీయ పతకాన్ని ఎగుర వేయాలని ఆదేశించండంలో అన్ని ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలల్లో జాతీయ పతకాన్ని అధికారులు, ప్రధానోపాద్యాయులు మంగళవారం ఎగుర వేశారు.

'సెప్టెంబరు 17 ముమ్మాటికి విద్రోహ దినమే'


పీఆర్టీయూ భవన్‌లో మాట్లాడుతున్న ప్రజాపంథా నాయకులు మల్లేష్


విగ్రహాలకు జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దబజార్, సెప్టెంబరు 17: సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని (ఏఐకెఎంఎస్) అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు బెల్ల మురళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన భూమయ్య మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల దోపిడి దౌర్జన్యాలను ప్రతిఘటిస్తూ దొరల, భూస్వాముల దోపిడిని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. తెలంగాణలో రూ.10లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆనాటి పోరాటంలో ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణగౌడ్, సుప్రియ, గంగాధర్, రాజు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: భూమి, భుక్తి,విముక్తి కోసం జరిగిన మహత్తరమైన శ్రామిక విముక్తి పోరాటామే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సెక్రటరియట్ సభ్యులు వి.ప్రభాకర్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సెప్టెంబర్ 17 విద్రోహ దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తెలంగాణ ప్రాంతంలో 1946 నుండి 1951 వరకు నైజాం పాలకులు, దేశ్‌ముఖ్‌లు, జమీందారుల దోపిడి,దౌర్జన్యాలు, వెట్టిచాకిరి, బానిస విధానానికి వ్యతిరేకంగా విరోచితంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రామకృష్ణ,రమేష్,దామోదర్,బాబన్న,రమేష్,ఆశీష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: సెప్టెంబర్ 17 విమోచనం కాదు, విలీనం కాదు ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ 1947ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర వచ్చినప్పటికి తెలంగాణ నైజాం పాలనే కిందనే ఉందన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమురయ్య, నందగిలతో పాటు అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, నాగమణి, బీపాషా బేగం, రవి, వైద్యనాథ్, తన్వీర్, లతీఫ్, అరుణ, మౌనిక, నాగేశ్వర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమ్‌గల్ పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయజెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కన్నెప్రేమలత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ షఫీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బోదిరే స్వామి జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జెజెనర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీసెల్


భీమ్‌గల్‌లో...

అధ్యక్షుడు గోపాల్‌నాయక్, బీసీసెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, వాక మహేష్, వేముగంటి రాజేశ్వర్, సతీష్, నవీద్, అజార్, జి.శన్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సెప్టెంబరు 17: మూమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా నాయక 'పడు సాయాగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన డిచ్‌పల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ.. కమ్యూనిస్ట్, గెరిల్ల పోరాటం ఉన్నత దశకు చేరిన తరు ణంలో తెలంగాణలో ఫ్యూడల్ నిజాం రజాకార్లు ఓటమి దశలో ఉన్న పరిస్థితుల్లో జమీందార్లు పల్లెలను విడిచి పట్టణాలకు పారిపోయిన నిజాం ప్రభువుతో రాజీ చేసుకొని నెహ్రూ, పటేల్ సైన్యం తెలంగాణపై మిలిటరి యాక్షన్ జరిపిందన్నారు. నిజాం 3రోజులలో లొంగిపోయే వి. దంగా ఒప్పందం చేసుకొని నజరనాలు రాజ్ ప్రముఖ బిరుదు అందు కున్నడన్నారు. తెలంగాణ ప్రజలు సెప్టెంబరు 17ను తెలంగాణ సా యుధ పొరాటానికి విద్రోహం తలపెట్టిన రోజుగా జర పాలని కోరారు. ఈవిలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు మురళి, రాజేందర్, మోహన్, రాందాస్, సుగుణ, లక్ష్మీ, గంగాధర్ సుజాత పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఏర్గట్ల: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బిజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎలేటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తూ చరిత్రను దాచడానికి ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొండ గణశ్యామ్, ఆనందం గంగేశ్వర్, గుండ విఠల్, జక్కని వంశీ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి పాఠశాలలో పాము కలకలం

● ప్రహారీ లేక పాములు, పశువులు సంచారం ● ఇబ్బందుల్లో విద్యార్థులు


పాఠశాల ప్రాంగణంలో పామును చంపిన దృశ్యం

కోటగిరి,సెప్టెంబరు 17: కోటగిరి మండల కేంద్రంలోని మాలివాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాగుపాము రావడం కలకలం రేపింది. పాఠశాల పక్కన అడవిని తలపించే విధంగా పొదలు, ముళ్ల చెట్లు పెరిగిపోవడంతో తరుచు పాములు సంచరిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పామును గమనించిన ఉపాధ్యాయుడు దానిని చంపివేయించారు. పాఠశాలకు విద్యార్థులను పంపాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. పాఠశాల ప్రాంగణం అంత చిట్టడవిని తలపిస్తుండడంతో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ప్రహారీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బ్రోచర్ ఆవిష్కరించిన టీయూ రిజిస్ట్రార్

డిచ్‌పల్లి, సెప్టెంబరు 17: ఈ నెల 25న కామర్స్ విభాగం మరియు టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ బెంగళూర్ సంయుక్తంగా నిర్వహించే క్లిక్ లెర్న్ టీచ్ ప్రైమ్ కార్యక్రమ బ్రోచర్ ను మంగళవారం టీయూ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్క్ షాపు డైరెక్టర్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి మాట్లాడుతూ.. డిగ్రీ మరియు పీజీ స్థాయిలో బోధించే కామార్స్ అధ్యాపకులకు మారిన సిలబస్ లో నూతన క్రియల ను సాంకేతికంగా సులభ పద్ధతిలో బోధించే పద్ధతులను తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టీయూ అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న కామార్స్ అధ్యాపకులు సెప్టెంబరు 23లోపల రిజిస్ట్రేషన్ చేసుకొన్నామ అవకాశం సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ బ్రోచర్ విడుదల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆరతి, డా.శ్రీనివాస్, శ్వేతా, గంగాధర్ లె పాల్గొన్నారు.

వరి పంటకు సుడిదోమ నివారణ చర్యలు

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు17: మండలంలో వరి పంటకు సుడిదోమ తెగులు సోకిందని దీని నివారణకు రైతులకు వ్యవసాయాధికారిణి దేవిక సలహాలు, సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని చింతలూర్ గ్రామంలో సుడిదోమ సోకిన వరి పంటను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. సుడి దోమ బ్యాక్టీరియ ఎండకు తెగులు సోకిందని, సుడి దోమ నివారణకు ముందును పిచికారి చేయాలని, ఎండకు తెగులుకు అగ్రిమైసిన్‌ను పిచికారి చేసినట్లయితే తెగుళ్ల, సుడిదోమను నివారించవచ్చని రైతులకు సూచించారు. వరి పొట్టదశలో పోటాస్ వేసినట్లయితే తెగుళ్ల తట్టుకునే శక్తి రావడమే గాకుండా గింజలో పాలుపోసుకొని గింజ బరువు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలిప్యాక్ సింగిల్‌సిండో ఛైర్మన్ నాగుల శ్రీనివాస్, ఏఈవో శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 17: కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుజాత, నాయకులు చాట్ల రాజేశ్వర్, కృష్ణమూర్తి, రాజు, రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంగుల అశోక్‌రెడ్డి, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, చాట్ల రాజేశ్వర్, పాత శివకృష్ణమూర్తి, కన్నయ్య, పాక రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మండల కేంద్రంతో పాటు గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో సంతోష్‌కుమార్, పంచాయతీ రాజ్ కార్యాలయం ముందు డీఈ బాల్‌లింగం జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్ధార్ రహిముద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో సయ్యద్ సాజిద్‌అలీ, ఏపీవో రవీందర్‌లు, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి తదితరులు జెండా ఆవిష్కరించారు.

మద్నూర్ : ఉమ్మడి మద్నూర్, డోంగ్లి మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మద్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో బాన్సువాడ డీఎల్‌పీవో నాగరాజు, తహసీల్దార్ కార్యాలయంలో ముజీబ్, రేణుకా చౌహాన్, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విజయ్‌కొండ, గ్రామ పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్‌చారి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో హరి వెంకట ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, భిక్కనూరు టీయూ సౌత్ క్యాంపస్, ఆయా పాఠశాలలు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు జాతీయపతకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి రజిత, ఎంపీడీవో రాజ్‌కిరణ్, తహసీల్దార్ శివప్రసాద్, ఆయాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ఆయా పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దోమకొండ: ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని దోమకొండ, బీబీపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండల సమీకృత కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి దయానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జెండాలను ఎగురవేశారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో మన్నే ప్రభాకర్ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో వద్ద తహసీల్దార్ మహేందర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ట్రెజరీ అధికారి సురేష్, ఎంఈవో వెంకటేశం, గిర్దావార్ శ్రీనివాస్, ఐసీడీఎస్ సీడీపీవో సరిత, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, మహిపాల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, కాంగ్రెస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ కార్యాలయంలో నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరెందర్, ఎంపీడీవో నరేష్, ఎస్సై అరుణ్‌కుమార్‌లతో పాటు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, బీజేపీ కార్యాలయం వద్ద జిల్లా కార్యావర్గ సభ్యుడు దత్తురాంలు జెండాను ఎగురవేశారు.

రామారెడ్డి: రామారెడ్డి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఎస్ఐ నరేష్‌గౌడ్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సురేష్ తదితరులు ఆయా కార్యాలయాలలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దికుంట నర్సాగౌడ్,ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, విండో డైరెక్టర్ లక్ష్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 17: కామారెడ్డి బీజేపీ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షురాలు అరుణతార జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించామని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికి నిజాంనిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి రాలేదని అన్నారు.దీంతో సాయుధ పోరాటాల అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో 1948 సెప్టెంబరు 17న తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలననుండి విమోచనం కలిగిందని అన్నారు. కొంతమంది కుహనా మేధావులు తెలంగాణ విలినం అని చరిత్రను పక్కదారి పట్టించే ప్రయత్నంచేస్తున్నారని కాని ఇది ముమ్మాటికి తెలంగాణ విమోచనమేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ విమోచనాన్ని అధికారికంగా జరపాలన్న కేసీఆర్ పదేళ్లు పాలించి మైనార్టీ ఓటు బ్యాంకు కోసం అధికారికంగా నిర్వహించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే ధోరణిప్రదర్శిస్తుందని అన్నారు. కేంద్రప్రభుత్వం పరేడ్ గ్రౌండ్‌లో అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేవైయం ఆధ్వర్యంలో రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రంజిత్‌మోహన్, జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి,నాయకులు భరత్, శ్రీనివాస్,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ ప్రజల పోరాటాలకు సర్దార్ వల్లభాయి పటేల్ ధీరత్వం తోడై నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి భారత యూనియన్‌లో విలీనమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను సెప్టెంబరు 17న పొందామని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విమోచన దినమేనని అన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు తుకారం, నా యకులు సంతోష్, కృష్ణ, బాలకిషన్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: పాల్వంచ మండల కేంద్రంలోని పాల్వంచమర్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనిల్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు.అనంతరం నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు పోసు అనిల్, జిల్లా కార్యదర్శి వడ్ల నరసింహచారి, తోటబాల రాజు,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వానుపత్రిలో రోగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల రాజేష్, మండల బీజేవైఎం అధ్యక్షుడు కంది మనోజ్ కుమార్, కిసాన్‌మోర్చ అధ్యక్షుడు అనుపాటి నరేందర్‌రెడ్డి, మహిళా నాయకురాలు గంగాజమున, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నత్తి గణేష్, అంజమ్మ, పట్టణ అధ్యక్షుడు తిప్పపురం రవి, అమర్‌నాథ్, నర్సింలు, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజపీ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణాకి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి రాలేదని, సాయుధ పోరాటాల అనంతరం సర్ధార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం వల్ల 1948 సెప్టెంబరు 17న తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విమోచనం కలిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్‌రెడ్డి, బీజేపీ నాయకులు కొనాల గంగారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణ, చాకలి గంగారాం, సిద్ధి బాలరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార

రికార్డు స్థాయిలో గణేష్ లడ్డు వేలంపాట

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 17: గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ముగియడంతో జుక్కల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గల గణేషుని విగ్రహాలను భక్తులు ఆనందోత్సాహాల మధ్య నిమజ్జనానికి తరలిస్తున్నారు. వారం రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథులను నిమజ్జనాకి ఆటపాటలతో భజనలు చేస్తు నిమజ్జనం కోసం తీసుకవెల్తున్నారు. ఈ క్రమంలో వారం రోజుల పాటు గణపయ్య చేతిలో ఉంచిన లడ్డూలను వేలం పాట నిర్వహిస్తున్నారు. దీంతో పాటుగానే గణేషుని మెడలో ఉంచిన దండలు, సేపులు, సీతాఫలాలు, శాలువాలు వేలంపాట వేయగా అవసరం ఉన్న భక్తులు పోటీ పడి వేలం పాటలో దక్కించుకుంటున్నారు. అదేవిధంగా జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో మున్నూరుకాపు గణేషుని మండపం వద్ద లడ్డూకు వేలంపాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన అస్పత్‌వార్ అనిల్ మల్లయ్య కుటుంబీకులు లడ్డూను 1 లక్ష 41 వేల 111 రూపాయలకు దక్కించుకున్నాడు. దీంతో కమిటీ సభ్యులు అనిల్ కుటుంబ సభ్యులకు స్వామివారి లడ్డూను అందజేశారు. జుక్కల్ నియోజకవర్గంలో అత్యధికంగా వేలంపాటలో ఈ లడ్డూకు ధర వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పండరి, వీరేశం, నితిన్, వినోద్, రాజు, సాయి, రాజేందర్, పండరి, అరుణ్, హన్మండు, గ్రామ పెద్దలు వినోద్ తదితరులు పాల్గొన్నారు.


వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న అనిల్ కుటుంబ సభ్యులు

పెద్దకొడప్‌గల్ తండాలో నిమజ్జన వేడుకల్లో ఘర్షణ

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 17: మండల కేంద్రంలో గల తండాలో గణేషుని నిమజ్జనం సందర్భంగా రెండు వర్గాల మధ్య పాత కక్ష్యలతో జరిగిన గొడవలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు సకాలంలో చేరుకుని ఇరువర్గాల వారిని అదుపులోకి తీసుకుని పరిస్థితికి అదుపులోకి తీసుకవచ్చారు. బిచ్కుంద సీఐ నరేష్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తండాలో గణేష విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకవెళుతున్న క్రమంలో మధ్యాహ్నం సమయంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ముందుగా గొడవ జరగగా, పోలీసులు సర్ది చెప్పడంతో గొడవ అంతటితో ఆగిపోయింది. అనంతరం గణేషుని నిమజ్జనం చేసిన అనంతరం తండాకు తిరిగి వచ్చిన అనంతరం తండాలో ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణ పడ్డారు. దీంతో రెండు వర్గాల వారికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చేందుకు ప్రయత్నించగా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో బిచ్కుంద సర్కిల్ పోలీసులతో పాటు, పిట్లం పోలీసులు పెద్ద కొడప్‌గల్ చేరుకుని గొడవలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. పాత కక్ష్యలతో ఈ గొడవ జరిగినట్లు నిర్ధారించిన పోలీసులు గొడవలకు పాల్పడిన వారిపై విచారణ చేసి కేసులు నమోదు చేస్తామని సిఐ నరేష్ తెలిపారు.

భిక్కనూరులో ఘనంగా అనంత చతుర్ధశి

భిక్కనూరు, సెప్టెంబరు 17: భిక్కనూరు మండల కేంద్రంలోని పోస్టాఫీసు సమీపంలో ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అనంత చతుర్ధశి పండుగను పురస్కరించుకుని అనంత పద్మనాభస్వామికి మంగళవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటుగా సిద్దిపేట, మెదక్ జిల్లాల నలుమూలల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని, కోటి వత్తులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అల్పాహారం, అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆలయంలో అనంత చతుర్ధశి పండుగను పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పులిపిరికి అరుదైన చికిత్స

▸ ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. నిజామాబాద్ జిల్లా, హోటల్ హరిత ఇందూర్, పంచవటి మెగామార్ట్ పైన, రైల్వే స్టేషన్ ఎదురుగా నిజామాబాద్ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం ఆదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. బుధ గురువారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లు లోని సంప్రదించాలన్నారు.


పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం


బూర్గుపల్లిలో సబ్సిడీ సిలిండర్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాల అందజేత

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 17: మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.500కే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారులకు పత్రాలను అందజేశామన్నారు. అంతకు ముందు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనం కోసమే సొసైటీ

గాంధారి, సెప్టెంబరు 17: రైతుల ప్రయోజనాల కోసమే సొసైటీలు ఉన్నాయని గాంధారి సింగిల్‌విండో ఛైర్మన్ సాయికుమార్ అన్నారు. మంగళవారం సింగిల్‌విండోలో రైతుల రుణమాఫీ చెక్కులను పంపిణీచేశారు. రైతుల కోసమే సింగిల్‌విండో ఉందని తెలిపారు. సింగిల్‌విండో పరిధిలోని రుణమాఫీ కొరకు 1017మంది రైతుల జాబితాను ప్రభుత్వానికి పంపామని మూడు విడుతలలో 476 మందికి రూ.2కోట్ల 78లక్షల 69వేల 154 మాఫీ అయ్యాయని తెలిపారు. మాఫీ అయిన వారికి 386 మందికి రూ.3కోట్ల 41లక్ష 09వేల 500ల పంటరుణాలను చెల్లించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పరమేష్,సింగిల్‌విండో కార్యదర్శి లక్ష్మన్, వైస్ చైర్మన్ ఉదల్‌సింగ్, సొసైటి డైరెక్టర్‌లు అశోక్‌రెడ్డి,సాయిలు, గణపతి,గాండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.


పోచారంలో కార్యకర్తలతో సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌ను గ్రామాల్లో మరింత బలోపేతం చేద్దాం

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 17: మండలంలోని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ప్రతీ నాయకుడు నడుం బిగించి పార్టీ కోసం పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసురెడ్డి కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని వదల్‌పర్తి, పోచారం, మాల్తుమ్మెద, గోలిలింగాల్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ అధ్యక్షుడు అక్కడి గంగారెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యుడు రాంచంద్రారెడ్డి, విక్రాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షుడు కుమార్, కార్యదర్శి మురళీగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరాంగౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్, సంజీవులు, జగన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 17 : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బాన్సువాడ బీజేపీ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం బాన్సువాడ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పెన్నులు ఇచ్చి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన సేవలు గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్‌రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనానికి పాల్పడిన వ్యక్తులకు దేహశుద్ధి

భిక్కనూరు, సెప్టెంబరు 17: దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను వేర్వేరుగా సీసీ పుటేజీ ఆధారంగా గుర్తించి పట్టుకుని దేహశుద్ధి చేసిన సంఘటనలు భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండంలోని జంగంపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే భిక్కనూరు మండల కేంద్రంలోని గంజిలో ఇస్తారాకుల కంపెనీ వద్ద పార్క్ చేసిన వాహనాల టైర్లను దొంగలిస్తున్న భిక్కనూరుకు చెందిన యువకుడిని, మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఎల్లమ్మ ఆలయంలో రాత్రి హుండీని పగులగొట్టి డబ్బులను ఎత్తుకెళ్లిన యువకుడిని ఇరువురిని వేర్వేరుగా సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించి పట్టుకుని చెట్టుకు, సిమెంట్ దిమ్మెకు కట్టేసి దేహశుద్ధి చేశారు. ఈ సందర్భంగా దొంగతనం చేసినట్లు వారు ఒప్పుకోవడంతో ఇరువురిని స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగించారు.

చిన్నమల్లారెడ్డిలో ఒకరి ఆత్మహత్య

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 17: మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన గాంధారి నరేష్(38) అనే వ్యక్తి సోమవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నట్లు గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మరణంతో కుంటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు.

లింగంపేట కిరాణ దుకాణంలో చోరీ

లింగంపేట, సెప్టెంబరు 17 : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆకుల సాయిలు కిరణ దుకాణంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి దుకాణంలోని సామగ్రితో పాటు నగదు చోరీ చేసినట్లు ఆయన తెలిపాడు. సోమవారం రాత్రి రోజు మాదిరిగానే దుకాణంకు తాళం వేసి వెళ్లగా రాత్రి తలుపుల తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి దుకాణంలోని సిగరెట్ డబ్బాలు, ఇతర విలువైన వస్తువులు కొంత నగదు చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

జ్యోతిబాపూలే విద్యార్థులకు విష జ్వరాలు

బిచ్కుంద, సెప్టెంబరు 17: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విద్యార్థులు మంగళవారం విషజ్వరాల భారిన పడడంతో ప్రిన్సిపాల్ భరత్‌భూషణ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పాఠశాలలోని 11 మంది విద్యార్థులకు జ్వరం, వాంతులు కావడంతో అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో విద్యార్థులను వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

భిక్కనూరు, సెప్టెంబరు 17: మండలంలోని జంగంపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొత్త నర్సింలు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటలకు అప్పటి నిజాం లొంగిపోయాడని, ఆ పోరాటంలో ఎంతో మంది వీరమరణం పొందారని అన్నారు. షేక్ మందంగి, మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ వంటి ఎందరో నాయకులు ఈ పోరాటంలో పాల్గొని ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అమరుల ఆశయా సాధనకు ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సవ్వ, నర్సింలు, సత్యతనారాయణ, మల్లు స్వరాజ్యం కాలనీ వాసులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
శాంతి	- సరిపోదా శనివారం
దర్శన్	- ఏఆర్‌ఎమ్
ప్రియా 35	- మత్తు వదలరా-2

బాన్సువాడ	
మహేశ్వరి	- మత్తు వదలరా 2
వెంకటేశ్వర	- శంకర్‌దాదా ఎంబీబీఎస్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

